క్లుప్తంగా

9వ వార్డులో మెట్టు యశోదమ్మ ప్రచారం



వైఎస్సార్‌సీపీ అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డిని గెలిపించాలని కోరుతున్న మెట్టు యశోదమ్మ

రాయదుర్గంటౌన్: పట్టణంలోని 9వ వార్డులో మున్సిపల్ చైర్‌పర్సన్ పొరాళ్ల శిల్ప, పట్టణ కన్వీనర్ అరవా శివప్ప, వైఎస్సార్ సీపీ నాయకుడు పొరాళ్ల శివకుమార్‌తో కలిసి మెట్టు యశోదమ్మ శుక్రవారం ప్రచారం చేశారు. ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మే 13న జరిగే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు రెండు సార్లు ఓటు వేసి ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి, ఎంపీ అభ్యర్థిగా శంకరనారాయణను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు గౌని లావణ్య, కోఆప్షన్ సభ్యులు శ్రీనివాసులు, నజీర్, వార్డు ఇన్‌చార్జ్‌లు గౌని శ్రీరామిరెడ్డి, చందన రామాంజనేయులు, నిజాముద్దీన్, బషీర్ అహ్మద్, చమ్మా అన్వర్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

జగనన్నను మరోసారి గెలిపించుకుందాం



వేపులపర్తిలో ప్రచారం చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

బ్రహ్మసముద్రం : జగనన్నను మరోసారి గెలిపించుకుని సీఎంను చేసుకుందాం అని ఎంపీ అభ్యర్థి మాలగుండ్ల శంకరనారాయణ సోదరుడు మల్లికార్జున, రాష్ట్ర కార్యదర్శి బోయ తిప్పేస్వామి అన్నారు . శుక్రవారం వేపులపర్తి, గుండిగానిపల్లి గ్రామాల్లో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందించిన వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిని మరోమారు సీఎం చేసుకోవాలంటే వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ చంద్రశేఖర్ రెడ్డి, కన్వీనర్ బసవరాజు, సీనియర్ నాయకులు గంగాధరప్ప, దొణస్వామి, మండల రైతు సంఘం అధ్యక్షుడు గోపాల్‌రెడ్డి, మల్లాపురం మల్లికార్జున, పైఇంటి మంజునాథ, శరణప్ప , నజీర్, ఎల్లప్ప, మాలింగ, నాగభూషణ , గంగాధర తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించండి



కోటగుడ్డంలో ప్రచారం చేస్తున్న తలారి కృష్ణ

కంబదూరు: ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే అభ్యర్థి రంగయ్య, ఎంపీ అభ్యర్థి శంకరనారాయణను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని తలారి కృష్ణ కోరారు. శుక్రవారం మండంలోని కోటగుడ్డంలో ఆయన స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులతో కలిసి ప్రచారం చేశాడు. కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యుడు నీలి శంకరప్ప,నాయకులు డాక్టర్ బొమ్మయ్య, నల్లప్ప, గంగాధర్, నాగరాజు, ఓబుళపతి, శేఖర్, ఒంటారెడ్డిపల్లి వెంకటేశులు తదితరులు పాల్గొన్నారు.

వర్షం కోసం ప్రార్థనలు



ప్రార్థనలు చేస్తున్న క్రైస్తవులు

రాయదుర్గంటౌన్: పట్టణంలోని జీసస్ కాలింగ్ మినిస్ట్రీస్ (జేసీఎం) చర్చి ఆధ్వర్యంలో శుక్రవారం సిద్దుల కొండ సమీపంలోని తోటలో ప్రార్థనలు చేశారు. జేసీఎం పాస్టర్ సల్మాన్ హంపన్న ఆధ్వర్యంలో ప్రార్థనలు జరిగాయి. మండుటెండలో అన్ని రకాల జీవులు ఇబ్బందులు పడుతాయన్నారని, వర్షం కురిపించాలని క్రైస్తవులు ప్రార్థించారు.

శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు



బొమ్మనహాళ్‌లో ఫ్లాగ్‌మార్చ్ నిర్వహిస్తున్న కేంద్ర బలగాలు, సీఐ ప్రసాద్

బొమ్మనహాళ్: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో గ్రామాల్లో శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు తప్పవని రూరల్ సీఐ ప్రసాద్ హెచ్చరించారు. శుక్రవారం మండలంలోని దర్గాహొన్నూరు, గోవిందవాడ, బొమ్మనహాళ్ గ్రామాల్లో బీఎస్ఎఫ్ బలగాలతో ఫ్లాగ్‌మార్చ్ నిర్వహిచారు. సీఐ మాట్లాడుతూ ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు ఎలక్షన్ కమిషన్ భారీ బందోబస్తు ఏర్పాట చేసిందన్నారు. ఎన్నికల నిబంధనలను ఎవరైనా ఉల్లంఘిస్తే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఎస్ఐ శ్రీనివాసులు, బీఎస్ఎఫ్ ఇన్‌స్పెక్టర్ కుల్దీప్ సింగ్ రాథోడ్, సిబ్బంది పాల్గొన్నారు.

తెలుగు తమ్ముళ్ల ధనదాహం

చెరువులను ఆధునికీకరించి, వర్షం నీటిని ఒడిసిపట్టి, భూగర్భ జలాలను పెంపొందిస్తామంటూ 2014-2019 మధ్య టీడీపీ హయాంలో చేపట్టిన నీరు-చెట్టు పథకం.. అప్పట్లో తెలుగు తమ్ముళ్లకు భోజ్యమైంది. వంక కనిపిస్తే చాలు పూడికతీత, చెరువు కనిపిస్తే చాలు ఆధునికీకరణ పేరుతో సాగించిన అవినీతి హద్దు, అదుపు లేకుండా పోయింది. ప్రజాధనం భారీగా ఖర్చుచేసినా ప్రయోజనం పిసరంతైనా లేకపోయింది. వైఎస్సార్‌సీపీ అధికారంలోకొచ్చాక చేసిన విజిలెన్స్ తనిఖీల్లోనూ అవినీతి బహిర్గతమైంది. పథకం వల్ల ప్రజలకు ఒనగూరిన ప్రయోజనమేమో గానీ.. కొందరు టీడీపీ నాయకులకు మాత్రం వరంగా మారింది.

– రాయదుర్గం:



నిధుల దోపిడీకి నిదర్శనమీ చిత్రం: గలగల పైదొడ్డి వద్ద చెక్‌డ్యామ్ లో పూడిక తీసిన ప్రాంతం (ఫైల్)

- 'నీరు- చెట్టు' పేరుతో రూ.కోట్ల నిధులు కొల్లగొట్టారు
- టీడీపీ హయాంలో పెచ్చుమీరిన అవినీతి
- మట్టి పనుల్లోనే అత్యధికంగా దోపిడీ
- అనవసర పనులకూ రూ.100 కోట్లకు పైగా ఖర్చు

» గుమ్మఘట్ట మండలం గలగల పైదొడ్డి సమీపంలోని పెద్ద వంకలో వాటర్‌షెడ్ నిధులతో నిర్మించిన ఓ చెక్ డ్యాంలో నీరు-చెట్టు ద్వారా పూడికతీత కోసం అప్పట్లో రూ.6.20 లక్షల వరకు ఖర్చు చేశారు. ఈ పనులు నాణ్యతగా లేకపోవడంతో చిన్న పాటి వర్షానికే వంక పూడిపోయి చెక్‌డ్యామ్ తెగిపోయింది. నిధులు నీటిలో కొట్టుకుపోయాయి. పనులు మాత్రం మళ్లీ చేయాల్సి వచ్చింది.

» కేపీదొడ్డి నుంచి పూలకుంట మీదుగా గోనబావి చెరువు వరకు వర్షం నీరు చేర్చే వంకలో మరమ్మతుల కోసం నీరు-చెట్టు ద్వారా రూ.19.80 లక్షలు మంజూరు చేశారు. ఈపనులు యంత్రాలతో చేసి చేతులు దులిపేశారు. ప్రస్తుతం వంక పూర్తిగా పూడిపోగా, మరమ్మతులు చేసిన ఆనవాళ్లు వెతికినా ఎక్కడా కనిపించవు. నీరు-చెట్టు పనులపై రాష్ట్ర ప్రభుత్వం జరిపిన విజిలెన్స్ తనిఖీల్లోనూ చాలాచోట్ల అవినీతి వెల్లడైంది. రాయదుర్గం మండలం గోపులాపురం వద్ద జరిగిన 6 పనుల్లోనూ అక్రమాలను అధికారులు తేల్చారు.

యంత్రాలతో తూతూ మంత్రంగా పనులు..

నీరు-చెట్టు పథకంలో టీడీపీ నేతల ధన దాహానికి రాయదుర్గం మండలం గోపులాపురం వద్ద అప్పట్లో జరిగిన ఆరు పనులు అద్దం పట్టాయి. ఈ పనులు చూసి విజిలెన్స్ అధికారులే విస్తుపోయారు. ఈ పథకం ద్వారా కాలువలు శుభ్రం, చెరువుల మరమ్మతులు, కొత్త చెక్‌డ్యామ్‌ల నిర్మాణం, నీరు నిల్వ ఉంచే వనరుల్లో పూడికతీత పనులు చేపట్టారు. పనులు దక్కించుకున్న తమ్ముళ్లు జేసీబీలతో తూతూ మంత్రంగా చేశారు. ఉపాధి కూలీలకు మాత్రం పనులు దొరక్క అప్పట్లో వలసలు కూడా వెళ్లాల్సి వచ్చింది. ఎక్కడైనా వంక కనిపిస్తే చాలు టీడీపీ నాయకులు అక్కడే తూతూమంత్రంగా పనులు చేసి, బిల్లులు చేసుకునేవారు.

నేతల కనుసన్నల్లోనే పనులు...

రాయదుర్గం, కళ్యాణదుర్గం, ఉరవకొండ నియోజకవర్గాల్లో జరిగిన అవినీతి అంతా ఇంతా కాదు. అప్పట్లో మంత్రి కాలవ శ్రీనివాసులు, మాజీ ఎమ్మెల్యే ఉన్నం హనుమంతరాయ చౌదరి, ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ కనుసన్నల్లోనే ఈ పనులన్నీ కార్యకర్త లకు వడ్డించారు. 2016 నుంచి 2019 వరకు నీరు-చెట్టు ద్వారా రాయదుర్గం నియోజకవర్గంలో 674 పనులకు సుమారు రూ.80 కోట్లు ఖర్చు చేయగా, కళ్యాణదుర్గం నియోజకవర్గంలో 625 పనులకు రూ.79 కోట్ల నిధులను ఖర్చు చేసినట్టు తెలిసింది. రూ.కోట్లు కుమ్మరించినా..పనులు మాత్రం నామమాత్రంగానైనా కనిపించలేదు. టీడీపీ నేతలు చేసిన పనులపై నేటికీ ప్రజలు విమర్శలు చేస్తూనే ఉన్నారు.



టీడీపీ నేతల అక్రమాలకు సాక్ష్యంగా నిలుస్తున్న కేపీదొడ్డి పెద్ద వంక (ఫైల్)

రూ.కోట్లల్లో అవినీతికి పాల్పడ్డారు



నీరు-చెట్టు పథకం టీడీపీ నాయకులకు అప్పట్లో ధనదాహం తీర్చింది. రూ.కోట్లు ప్రభుత్వ నిధులు తమ్ముళ్ల జేబుకు చేరాయి. బడా నాయకులకు పర్సెంటేజీలు అందాయి. పనులు చేసిన ప్రతి చోటా దారుణ పరిస్థితి కనిపిస్తోంది. వంకలు, వాగులన్నీ కొల్లగొట్టారు. ఆ పేరు వింటేనే పేదలు నేటికీ ఉలిక్కి పడుతున్నారు. యంత్రాలతో పనులు చేసి ఉపాధి కూలీల పొట్టగొట్టారు. ఆ నాటి అక్రమాలన్నీ నేటికీ కళ్లకుకట్టినట్టు కనిపిస్తుండడం విశేషం. విజిలెన్స్ అధికారులు కొన్ని అక్రమాలు నిగ్గుతేల్చారు.

– భోజరాజ్‌నాయక్, మార్కెట్‌యార్డ్ చైర్మన్, రాయదుర్గం

61 మంది వలంటీర్ల రాజీనామా



రాజీనామా లేఖలను అందిస్తున్న వలంటీర్లు

రాయదుర్గంటౌన్: పట్టణంలోని 18 సచివాలయాల పరిధిలో దాదాపు 61 మంది వార్డు వలంటీర్లు రాజీనామా చేశారు. ఈ నెల 18 నుంచి 25 వరకు రాజీనామాలు చేసి ఆయా సచివాలయాల్లోని అడ్మిన్లకు రాజీనామా పత్రాలను సమర్పించారు.

ఓటు హక్కు వినియోగించుకోండి

కంబదూరు: ప్రతి ఒక్కరూ ఓటు హక్కు నిర్భయంగా వినియోగించుకోవాలని డీఎస్పీ బి.శ్రీనివాసులు సూచించారు. శుక్రవారం మండలంలో కర్తనపర్తి, తిమ్మాపురం, కంబదూరు, మర్రిమాకులపల్లి గ్రామాల్లో డీఎస్పీ శ్రీనివాసుల ఆధ్వర్యంలో కేంద్ర సాయుధ బలగాలతో కవాతు నిర్వహించారు. కార్యక్రమంలో సీఐ నాగరాజు, ఎస్ఐ ఆంజనేయులు, బీఎస్ఎఫ్ సబ్ ఇన్‌స్పెక్టర్ కుల్దీప్‌సింగ్ రాథోడ్ తదితరులు పాల్గొన్నారు.

నేడు మెట్టు రోడ్‌షో

కణేకల్లు: మండలంలోని 43 ఉడేగోళం, బ్రహ్మసముద్రం, బెణికల్లు గ్రామాల్లో ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి శనివారం రోడ్‌షో ఉంటుందని మాజీ ఎంపీపీ ఆలేరి రాజగోపాల్‌రెడ్డి, కణేకల్లు మండల వైఎస్సార్‌సీపీ కన్వీనర్ ఆలూరు చిక్కణ్ణ, పట్టణ కన్వీనర్ టీ కేశవరెడ్డి తెలిపారు. మధ్యాహ్నం 3:30 గంటల నుంచి ప్రచారం ప్రారంభమవుతుందన్నారు.

సజావుగా నామినేషన్ల పరిశీలన

కళ్యాణదుర్గం రూరల్: నియోజకవర్గ కేంద్రంలో శుక్రవారం నామినేషన్ల పరిశీలన సజావుగా జరిగింది. ఈనెల 18 నుంచి 25 వరకు నామినేషన్ల ప్రక్రియ జరిగింది. మొత్తం 17 నామినేషన్లు దాఖలు అయ్యాయి. పరిశీలనలో భాగంగా ఇప్పటివరకు దాఖలైన ఎన్నికల నామినేషన్‌లో ఒక సబ్‌స్టిట్యూట్ నామినేషన్‌ను తిరస్కరించినట్లు ఆర్డీఓ రాణి సుస్మిత తెలిపారు.

అద్వితీయ విజయం తథ్యం

- నేటి నుంచి ప్రచారం మరింత ముమ్మరం
- వైఎస్సార్‌సీపీ అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి



నామినేషన్ పరిశీలన అనంతరం విజయ సంకేతం చూపుతున్న మెట్టు

రాయదుర్గం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలే వైఎస్సార్ సీపీ విజయానికి నాందీ అని, ఎవరెన్ని కుట్రలు చేసినా అద్వితీయ విజయం తథ్యమంటూ వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి ధీమా వ్యక్తం చేశారు. శుక్రవారం ఆర్వో కార్యాలయంలో నామినేషన్ పరిశీలన పూర్తయ్యాక బయటకొచ్చి వైఎస్సార్ సీపీ రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌని ఉపేంద్రారెడ్డి, కౌన్సిలర్ పైతోట సంజీవ, మాజీ కౌన్సిలర్ రఘురాంతో కలసి ఆయన విలేకరులతో మాట్లాడారు. వైఎస్సార్‌సీపీ ప్రజల్లో అంతులేని అభిమానం చూరగొనిందన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి 2024 ఎన్నికల మేనిఫెస్టోను శనివారం విడుదల చేస్తారని, ఆ తర్వాత టీడీపీ కనుమరుగై పోతుందన్నారు. జగన్ చెప్పారంటే.. చేస్తారంతే అనే నమ్మకం ప్రజల్లో బలంగా ఉందన్నారు. 2019 ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీనీ తప్పకుండా నెరవేర్చిన ఘనత జగన్‌కే దక్కిందన్నారు. 2014 ఎన్నికల్లో ఇదే కూటమితో జతకట్టిన చంద్రబాబు గెలుపు కోసం అమలుకు సాధ్యం కాని తప్పుడు హామీలిచ్చి ప్రజలను మోసం చేశాడన్నారు. రైతు రుణ మాఫీ, డ్వాక్రా రుణమాఫీ, బ్యాంకుల్లో బంగారం రుణాలన్నీ భేషరతుగా మాఫీ అని చెప్పి, ఆతర్వాత అందరికీ కుచ్చుటోపీ పెట్టాడన్నారు. ఇంటికో ఉద్యోగం అని చెప్పి ఊరికి ఒక్కటి కూడా ఇవ్వలేకపోయారన్నారు. సంక్షేమ పథకాలు పేదలకు ఇస్తే రాష్ట్రం మరో శ్రీలంక అవుతుందని చంద్రబాబు అన్నాడు.. ఎన్నికలు వచ్చాయని అపద్ధపు హామీలు ఇస్తున్నాడన్నారు.

ప్రజా విజయాన్ని అడ్డుకోలేరు...

రాష్ట్రం అన్ని విధాలా బాగుపడాలంటే ముఖ్యమంత్రిగా జగన్ మాత్రమే ఉండాలన్నారు. యువత, మేధావులు, మహిళలు ఇలా అన్ని వర్గాల ప్రజలు ఈ ఎన్నికల్లో ఆలోచించి ఓటు వేయాలన్నారు. 14 ఏళ్ల ముఖ్యమంత్రి గా ఉన్నప్పుడే చేయలేని అభివృద్ధి మళ్లీ గెలిపిస్తే చెస్తానని చెప్పే వ్యక్తి చంద్రబాబు అయితే, నా వల్ల మేలు జరిగి ఉంటేనే వచ్చే ఎన్నికల్లో ఓటెయ్యండి అని అడిగే దమ్మున్న నాయకుడు జగన్ అని గుర్తు చేశారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ఏపీలో మాత్రమే అక్కచెల్లెమ్మల ఖాతాలకు నేరుగా రూ.2.65 లక్షల కోట్లు సంక్షేమ పథకాలు చేర్చిన ఏకైక సీఎంగా జగన్ చరిత్రలో నిలిచారన్నారు. టీడీపీతో పాటు అంతర్గతంగా కుట్రలు చేసే మరికొందరితో రాయదుర్గంలో యుద్ధం చేయాల్సి వస్తోందన్నారు. ప్రజలు వారిని ఛీ కొట్టిన బుద్ధిరావడం లేదన్నారు. వారిద్దరు కలసి ఎంత దుష్ప్రచారం చేసినా ప్రజా విజయాన్ని అడ్డుకోవడం సాధ్యం కాదన్నారు.

నామినేషన్‌కు వచ్చిన వారందరికీ కృతజ్ఞతలు..

ఎమ్మెల్యే అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసేందుకు అన్ని వర్గాల ప్రజలు ఏకమై ఎండను సైతం లెక్కచేయకుండా గంటల తరబడి వెంట నడిచి మద్దతుగా నిలిచిన వారందరికీ పేరు పేరునా ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నికలకు ముందే విజయ సంకేతంగా ఈ ర్యాలీ నిలుస్తోందన్నారు. ఇందుకు కృషి చేసిన వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్త లందరికీ రుణపడి ఉంటానన్నారు. మరో 15 రోజులు ఇదే ఊపుతో కష్టపడి పనిచేస్తే రాయదుర్గం కోటపై వైఎస్సార్‌సీపీ జెండా ఎగుర వేద్దామని పిలుపునిచ్చారు.

సంక్షేమ సారథిని మరోసారి ఆశీర్వదించండి



ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న తలారి రంగయ్య



గజమాలతో స్వాగతం పలుకుతున్న హుళికల్లు నాయకులు

- కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అభ్యర్థి రంగయ్య

కళ్యాణదుర్గం రూరల్: త్వరలో జరగనున్న ఎన్నికల్లో సంక్షేమ రథసారథిని మరోసారి ఆశీర్వదించాలంటూ ఎమ్మెల్యే అభ్యర్థి తలారి రంగయ్య ఓటర్లను కోరారు. శుక్రవారం మండలంలోని హుళికల్లు, మల్లికార్జున పల్లి, ఇట్లంపల్లి, చాపిరి మాదిరెడ్డి పల్లి గ్రామాల్లో ఎన్నికల ప్రచారంలో భాగంగా రోడ్ షో నిర్వహించారు. ఎమ్మెల్సీ మంగమ్మ హాజరయ్యారు. అనంతరం తలారి రంగయ్య, మాదినేని ఉమామహేశ్వరనాయుడు మాట్లాడుతూ మే 13న జరిగే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు రెండుసార్లు ఓటు వేసి, ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. రానున్న ఎన్నికలు పేదలు, పెత్తందారులకు జరు గుతున్న యుద్ధం అని, ఇందులో పేదల పక్షాన ఉన్న జగనన్నను మరోమారు సీఎం చేసుకుందామని పిలుపునిచ్చారు. దేశంలో ఏరాష్ట్రంలో లేని విధంగా సచివాలయాలు ఏర్పాటు చేసి, వలంటీర్ల వ్యవస్థను తీసుకొచ్చారన్నారు. పారదర్శకంగా నేరుగా సంక్షేమ పథకాలు వర్తించాయన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు తిప్పేస్వామి, జిల్లా యువజన నాయకుడు రమేష్ గౌడ్, జెడ్పీటీసీ బొమ్మన్న, వైస్ ఎంపీపీ లక్ష్మీకాంతమ్మ, మండల కన్వీనర్ సర్వోత్తం, మండల జేసీఎస్ కన్వీనర్ ఆంజనేయులు, చాపిరి సర్పంచ్ హనుమంత్ రెడ్డి, మానిరేవు సర్పంచ్ చంద్రనాయక్, ఎంపీటీసీ హనుమంత్‌రెడ్డి, గొల్ల ఎంపీటీసీ ఓబయ్య, నాయకులు నారాయణపురం వెంకటేశులు, కొత్తూరు బాబు, గొల్ల సూరి, దొడగట్ట నారాయణ, సత్తి, బిక్కిహరి, గొల్ల మోహన్ రెడ్డి, బ్రహ్మయ్య, నాగేష్ నాయక్, బడప్ప, బుదప్ప, గిరి, వెంకటేశులు, చిత్తయ్య, కొళ్ళపురి, రాజు, సూరి, నరేంద్రరెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలో చేరిక



కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి తలారి రంగయ్య



వైఎస్సార్‌సీపీలోకి చేరిన వారితో ఎమ్మెల్యే అభ్యర్థి రంగయ్య



పార్టీలోకి చేరిన వారితో ఎమ్మెల్యే అభ్యర్థి తలారి రంగయ్య, నాయకులు

కళ్యాణదుర్గం: కుందుర్పి మండలం కరిగానిపల్లికి చెందిన టీడీపీ కార్యకర్తలు వైఎస్సార్‌సీపీలో చేరారు. శుక్రవారం స్థానిక సరోజా కాంపౌండ్‌లోని పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే అభ్యర్థి తలారి రంగయ్య, జెడ్పీటీసీ రాధాస్వామి సమక్షంలో పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. కరిగానిపల్లికి చెందిన తిప్పేరుద్ర, బొమ్మయ్య, యల్లక్క టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీలో చేరారు.

పాళ్లూరులో పది కుటుంబాలు చేరిక

కంబదూరు: మండలంలోని పాళ్లూరుకు చెందిన టీడీపీ కార్యకర్తలు వైఎస్సార్‌సీపీలో చేరారు. శుక్రవారం ఎమ్మెల్యే అభ్యర్థి తలారి రంగయ్య సమక్షంలో పచ్చ వెంకటరమణ, వెంకటస్వామి, శంకరాచారి, మల్లికార్జున యాదవ్, నాగరాజు, నరసింహులు, హనుమన్న, గోపాల్, ఎర్రిస్వామి తదితర పది కుటుంబాలు టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీ తీర్థం పుచ్చుకున్నాయి. జెడ్పీటీసీ గుద్దెళ్ల నాగరాజు,నాయకులు రామకృష్ణ, ఈరన్న, ఎర్రిస్వామి, అశోక్, డాక్టర్ నాగరాజు పాల్గొన్నారు.

కళ్యాణదుర్గం: టీడీపీ నుంచి పలువురు వైఎస్సార్‌సీపీలో చేరారు. శుక్రవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే అభ్యర్థి తలారి రంగయ్య సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. కళ్యాణదుర్గం మండలం వెంకటంపల్లికి చెందిన టీడీపీ కార్యకర్తలు రోషన్ వలి, హుస్సేన్, హుస్సేన్, దాదావలి, పెద్దన్న, జాఫర్, గఫూర్, షేక్షావలి, సి.నరసింహులు, మాలిక్, ఆంజనేయులు, నరసింహులుతోపాటు 15 కుటుంబాలు వైఎస్సార్‌సీపీలో చేరాయి. కార్యక్రమంలో జెడ్పీటీసీ బొమ్మన్న, సర్పంచ్ చంద్రానాయక్, నాయకులు నరసింహులు, సుధాకర్, సురేష్, సోమేశేఖర్, ఈశ్వర్ నాయక్, హనుమంత్ నాయక్, సుధీర్ పాల్గొన్నారు.

అండేపల్లిలో బాధిత కుటుంబానికి పరామర్శ..

కంబదూరు: అండేపల్లికి చెందిన రాష్ట్ర జానపద, సృజనాత్మక అకాడమీ డైరెక్టర్ బాబురెడ్డి వదిన గుడ్డం మధుమతి (46) అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందింది. మధుమతి మృతదేహానికి ఎమ్మెల్యే అభ్యర్థి తలారి రంగయ్య, నాయకుడు మాదినేని ఉమా మహేశ్వరనాయుడు పూలమాలలు వేసి నివాళులర్పించారు. రైతు విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శులు గోవింద్, కదిరిదేవరపల్లి హనుమంతరాయుడు, జిల్లా కమిటీ సభ్యుడు నీలి శంకరప్ప,నాయకులు తిమ్మరాయుడు, గొల్ల సూరి,మాజీ మా ర్కెట్ యార్డు చైర్మన్ దొడగట్ట నారాయణ, తలారి సత్తి,లాయర్ హనుమంత్‌రెడ్డి, కుర్లపల్లి మంజునాథ్ చౌదరి, అనంద్‌చౌదరి, గాజుల రామాంజనేయులు, నరేష్, ఎంపీటీసీ ఓబయ్య, చిన్నంపల్లి శ్రీనివాసులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా ముగిసిన నామినేషన్ల పరిశీలన

- రాయదుర్గం బరిలో 14 మంది అభ్యర్థులు
- ముగ్గురి నామినేషన్లు తిరస్కరణ



పరిశీలన కార్యక్రమంలో పాల్గొన్న వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు

రాయదుర్గం: నామినేషన్ల పరిశీలన ప్రక్రియ ప్రశాంతంగా పూర్తయ్యింది. నియోజకవర్గంలో ఈ నెల 18 నుంచి 25 వరకు నామినేన్లు స్వీకరించారు. 17 మంది అభ్యర్థులు 22 సెట్లు దాఖలయ్యాయి. శుక్రవారం రాయదుర్గం ఆర్వో కార్యాలయంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారి కరుణకుమారి ఆధ్వర్యంలో స్క్రూటీ్ని నిర్వహించారు. మూడు నామినేషన్లు పలు కారణాల వల్ల తిరస్కరణకు గురైనట్లు ఆర్వో, ఏఆర్వో చిట్టిబాబు తెలిపారు.

బరిలో నిలిచేది వీరే..

వైఎస్సార్ సీపీ - మెట్టు గోవిందరెడ్డి, కాంగ్రెస్ - వడ్డే చిన్నప్పయ్య, టీడీపీ - కాలవ శ్రీనివాసులు, బహుజన సమాజ్ పార్టీ- సీ నాగరాజు, భారత చైతన్య యుజన పార్టీ- ప్రతాప్‌రెడ్డి, స్వతంత్ర అభ్యర్థి- కావలి శ్రీనివాసులు, స్వతంత్ర అభ్యర్థి- కురుబ శ్రీనివాసులు, స్వతంత్ర అభ్యర్థి- కావలి శ్రీనివాసులు, స్వతంత్ర అభ్యర్థి- బళ్లారి గోవిందు, స్వతంత్ర అభ్యర్థి- ఎమ్. గోవిందు, స్వతంత్ర అభ్యర్థి- పగడాల గోవింద రాజులు, స్వతంత్ర అభ్యర్థి- హరిజన రంగనాథ్, స్వతంత్ర అభ్యర్థి- ఉండాల రామచంద్రారెడ్డి, స్వతంత్ర అభ్యర్థి- ఉషారాణి నామినేషన్లు ఓకే చేశారు. ఈ నెల 29న విత్‌డ్రా ఉంటుందని ఎన్నికల అధికారి తెలిపారు.

స్వతంత్ర అభ్యర్థులు అధికం..

ఎన్నికల క్రతువులో కీలక ఘట్టాలు అయిన నామినేషన్ల దాఖలు, నామినేషన్ల పరిశీలన ప్రక్రియలు పూర్తయ్యాయి. 17 మంది నామినేషన్లు వేయగా, ఇందులో ముగ్గురు అభ్యర్థులు తిరస్కరణకు గురయ్యారు. మిగిలిన 14 మందిలో 9 మంది స్వతంత్ర అభ్యర్థులు పోటీలో నిలిచారు. 29 విత్‌డ్రాలు ముగిశాక వీరందరికీ గుర్తులు కేటాయిస్తున్నట్టు ఆర్వో తెలిపారు. మెట్టు వెంట తనయుడు మెట్టు విశ్వనాథ్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌని ఉపేంద్రారెడ్డి, అడ్వొకేట్ వెంకటరెడ్డి, గుమ్మఘట్ట మండల కన్వీనర్ గౌని కాంతారెడ్డి, నాయకుడు పొరాళ్ల శివా, మాజీ జెడ్పీటీసీ వన్నప్ప, రాయంపల్లి సర్పంచ్ రామాంజనేయులు, కౌన్సిలర్ పైతోట సంజీవ, మాజీ కౌన్సిలర్ రఘురామ్, బేలోడు రామాంజనేయులు, కల్యం వాల్మీకి సురేష్, వరకూటి రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు.

ముగిసిన బ్రహ్మోత్సవాలు



శయనోత్సవం నిర్వహించిన దృశ్యం

రాయదుర్గంటౌన్: పట్టణంలోని కోటలో వెలసిన స్వయంభూ జంబుకేశ్వర స్వామి బ్రహ్మోత్సవ వేడుకలు శుక్రవారం నాటితో ముగిశాయి. చివరి రోజు శుక్రవారం సాయంత్రం సప్త ప్రాకారోత్సవం, శయనోత్సవం జరిగింది. అంతకుముందు ప్రత్యేక పూజలు, తీర్థ ప్రసాద వినియోగం జరిగింది. కార్యక్రమంలో ఈఓ నరసింహారెడ్డి, సిబ్బంది జితేంద్ర పాల్గొన్నారు.

ఘనంగా బచ్చనకల్లేశ్వరస్వామి విగ్రహ ప్రతిష్ట



ఆలయంలో కొలువుదీరిన బచ్చనకల్లేశ్వరస్వామి

కణేకల్లు: మండలంలోని పెనకలపాడులో ఇటీవల రూ.2 కోట్లతో జీర్ణోద్ధరణ చేసిన బచ్చనకల్లేశ్వరస్వామి ఆలయంలో శుక్రవారం ఉదయం విగ్రహ ప్రతిష్ట నిర్వహించారు. ఆలయంలో మూడ్రోజుల నుంచి హోమాలు, పూజలు జరిపించా రు. శుక్రవారం వేకువజామున పలు పూజల అనంతరం స్వాములు మురళీకృష్ణ, బెల్దోనాస్వామి, మృత్యుంజయ స్వా మి ఆధ్వర్యంలో వేదమంత్రాలను పఠిస్తూ బచ్చనకల్లేశ్వరస్వామి, వసికేరప్పస్వామి విగ్రహాలకు ప్రాణప్రతిష్ట చేశారు.

ఘనంగా శివలింగ ప్రతిష్ట



హోమం నిర్వహిస్తున్న దృశ్యం

బ్రహ్మసముద్రం : భైరసముద్రంలో నూతనంగా మహా గణపతి, శివలింగం , పార్వతి, విగ్రహాల ప్రతిస్థాపన జరిగింది. సర్పంచ్ టీపీ ప్రేమ ప్రసాద్‌రెడ్డి దంపతుల ఆధ్వర్యంలో మహాగణపతి పూజ,నవగ్రహ పూజ, శాంతి హోమం, పూర్ణాహుతి, విశేష పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు.

నేడు సర్వసభ్య సమావేశం

బ్రహ్మసముద్రం : స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో శనివారం ఉదయం 10:30 గంటలకు ఎంపీపీ కంబం చంద్రశేఖర్ రెడ్డి అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు, ఎంపీటీసీలు, సర్పంచులు, కోఆప్షన్ మెంబర్లు హాజరుకావాలని ఎంపీడీఓ దాసానాయక్ ఓ ప్రకటనలో తెలిపారు.